BCINEET OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 111 | సోమవారం | 04-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

# అతన్ని కలవడం

## నా పెద్ద తప్పు



బుల్లితెర నటి, సోషల్ మీడియా సెన్సేషన్ అషు రెడ్డి గత కొన్ని రోజులుగా ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలుస్తూనే ఉంది. తాజాగా ఆమె తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా తన మాజీ ప్రియుడి గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. జబర్దస్త్ వర్ష హోస్ట్ చేసిన ఒక షోలో పాల్గొన్న అషు రెడ్డి, తన జీవితంలో చేసిన అతిపెద్ద తప్పు గురించి బయటపెట్టింది. “ఆ ఒక్క రోజు పని మీద బయటకు వెళ్ళినప్పుడు, నా మాజీ ప్రియుడిని కలవకుండా ఉండి ఉంటే బాగుండేది” అని ఆమె పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. అతడిని కలవడం వల్లే తన జీవితంలో ఇన్ని సమస్యలు వచ్చాయని ఆవేదన చెందింది. ఒక ఇంటర్వ్యూ వల్ల కూడా తనకు ఇబ్బందులు ఎదురయ్యాయని, ఆ రోజు తీసుకున్న నిర్ణయం తనను ఇప్పటికీ వేధిస్తోందని చెప్పుకొచ్చింది.

ఈ వివాదాల వల్ల తన కంటే తన తల్లిదండ్రులు ఎక్కువగా బాధపడుతున్నారని అషు ఎమోషనల్ అయ్యింది. “నేను చేసిన తప్పులకు ఎవరైనా నన్ను ఏమైనా అంటే పడతాను. కానీ, అపార్ట్‌మెంట్లలో నా గురించి తప్పుగా మాట్లాడుతుంటే నా తల్లిదండ్రులు తట్టుకోలేకపోతున్నారు. వారు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం నాకు ఇష్టం లేదు” అని కన్నీరు పెట్టుకుంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఇంతకీ ఆ మాజీ ప్రియుడు ఎవరు? అని నెటిజన్లు ఆరా తీస్తున్నారు. మరోవైపు, హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై ధర్మేంద్ర వద్ద రూ. 9.35 కోట్లు తీసుకుని మోసం చేసిందనే ఆరోపణలపై అషు రెడ్డి ఇప్పటికే స్పందించింది. తన పరువుకు భంగం కలిగించేలా వార్తలు ప్రసారం చేయకూడదని ఆమె హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై స్పందించిన న్యాయస్థానం, ఆమె వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే కథనాలను ప్రసారం చేయవద్దని మీడియాకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అటు కోర్టు గొడవలు, ఇటు వ్యక్తిగత జీవితంలోని బాధలతో అషు రెడ్డి ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది.

# మాస్ కాంబో ఖరారు




నందమూరి అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. నందమూరి బాలకృష్ణ మరియు స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కలయికలో రాబోతున్న క్రేజీ ప్రాజెక్ట్ ఎన్బీకే112 అధికారికంగా ఖరారైంది. ఈ చిత్రానికి సంబంధించిన అనౌన్స్మెంట్ రావడంతో.. సోషల్ మీడియాలో సందడి మొదలైంది. బాలకృష్ణ అంటేనే మాస్ జాతర. ఆయన డైలాగ్ డెలివరీ స్క్రీన్ ప్రెజెన్స్ థియేటర్లలో పూనకాలు తెప్పిస్తాయి. మరోవైపు కొరటాల శివ తన చిత్రాల్లో బలమైన సామాజిక అంశాలను అంతర్లీనంగా ఉంచుతూనే హీరోలను ఎంతో హుందాగా చూపిస్తారు.

ఈ ఇద్దరు దిగ్గజాల కలయికలో సినిమా వస్తోందంటే, అది కేవలం యాక్షన్ డ్రామా మాత్రమే కాకుండా ఒక పవర్‌ఫుల్ మెసేజ్ ఓరియెంటెడ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం బాలయ్య ఫుల్ ఫామ్‌లో ఉండటం, అలాగే కొరటాల శివ చివరగా ‘దేవర’తో బిగ్గెస్ట్ హిట్ అందుకోవడంతో, ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎస్‌ఎల్వీ సినిమాస్ మరియు యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం.. ఒక అద్భుతమైన కథాంశంతో రాబోతోందని అనౌన్స్మెంట్‌తోనే అర్థమవుతోంది. బాలయ్య నటవిశ్వరూపం, కొరటాల మేకింగ్ స్టైల్ కలిస్తే థియేటర్లలో పూనకాలేనని నందమూరి అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు మరియు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. మరి బాలయ్యతో కొరటాల ఎలాంటి మాస్ ట్రీట్ ఇస్తాడో చూడాలి.

# మౌనీ రాయ్ సర్జరీ రచ్చ




బాలీవుడ్ గ్లామర్ బ్యూటీ మౌనీ రాయ్ చుట్టూ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న సర్జరీ వివాదం ఇప్పుడు ఇండస్ట్రీలో పెద్ద చర్చకు దారితీసింది. మౌనీ రాయ్ తన లుక్ విషయంలో చేసిన మార్పులపై నెటిజన్లు దారుణంగా ట్రోల్ చేస్తుండటంతో, ఆమెకు మద్దతుగా నటి పవిత్ర పునియా రంగంలోకి దిగింది. ఇటీవల ‘ది డెవిల్ వేర్స్ ప్రాడా 2’ స్పెషల్ స్క్రీనింగ్ వేడుకకు మౌనీ రాయ్ హాజరయ్యారు. అక్కడ ఆమె ఎంతో స్టైలిష్‌గా కనిపించినప్పటికీ, కొందరు నెటిజన్లు ఆమె ముఖ కవళికలను టార్గెట్ చేస్తూ విమర్శలు మొదలుపెట్టారు. మౌనీ రాయ్ తన అందాన్ని పెంచుకోవడానికి పదే పదే సర్జరీలు చేయించుకుంటోందని, ఆమె సహజత్వం కోల్పోయిందంటూ నెగటివ్ కామెంట్స్ చేశారు. ఈ ఫోటోలను కొన్ని సోషల్ మీడియా పేజీలు పనిగట్టుకుని వైరల్ చేస్తూ, మౌనీని కించపరిచేలా క్యాప్షన్లు ఇవ్వడం వివాదాస్పదమవుతోంది.

ఈక్రమంలో.. తాజాగా, మౌనీ రాయ్‌పై జరుగుతున్న ఈ దాడిని చూసి నటి పవిత్ర పునియా ఆగ్రహం వ్యక్తం చేశారు. మౌని రాయ్ ఫోటోను షేర్ చేస్తూ ట్రోలర్లకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. “మౌనీ రాయ్ లేదా ఏ ఇతర నటీనటులైనా సరే.. వారు ఏం చేసుకుంటున్నారో అది వారి వ్యక్తిగత విషయం. ఇది మీ వంటగది కాదు, అక్కడ వండుతున్నది మీ వంటకం అంతకంటే కాదు” అంటూ పవిత్ర మండిపడ్డారు. ముఖ్యంగా మౌనీ రాయ్ లక్ష సర్జరీలు చేయించుకుందంటూ ఎగతాళి చేసే వారికి, “ఆ సర్జరీల కోసం మీ దగ్గర డబ్బులు తీసుకోలేదు కదా” అని ఘాటుగా బదులిచ్చారు. మౌనీ రాయ్ అందాన్ని విమర్శిస్తూ పేజీల ఎంగేజ్‌మెంట్ పెంచుకోవాలని చూస్తున్న వారిపై పవిత్ర విరుచుకుపడ్డారు. మౌనీ వంటి నటీనటులు ఎంతో కష్టపడి ఈ స్థాయికి వస్తారని, వారిని కేవలం ఒక ఫోటో లేదా లుక్ ఆధారంగా జడ్జ్ చేయడం సరైనది కాదని ఆమె అభిప్రాయపడ్డారు. మౌనీ ఇప్పటికే ‘నాగిని’ సీరియల్ ‘బ్రహ్మాస్త్ర’ వంటి సినిమాలతో తన నటనను నిరూపించుకున్నారని, ఆమె వ్యక్తిగత నిర్ణయాలను గౌరవించాలని పవిత్ర కోరారు. మొత్తానికి మౌనీ రాయ్ చుట్టూ తిరుగుతున్న ఈ సర్జరీ వివాదం సెలబ్రిటీల వ్యక్తిగత స్వేచ్ఛపై మరోసారి పెద్ద చర్చను లేవనెత్తింది. మౌనీ రాయ్ ఈ విషయంలో మౌనంగా ఉన్నప్పటికీ, ఆమె తరపున పవిత్ర ఇచ్చిన కౌంటర్లు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ అయ్యాయి.

# త్వరలోనే

## సీక్వెల్ రాబోతుంది

అక్కినేని హీరో నాగచైతన్య త్వరలో ‘వృషకర్మ’తో రాబోతున్నాడు. ‘తండేల్’తో భారీ విజయం అందుకున్న తర్వాత చైతన్య నుంచి వస్తున్న ఈ చిత్రంపై ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్లో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. దీంతో వరుస ఇంటర్వ్యూస్‌లో పాల్గొంటూ సందడి చేస్తున్నాడు. ఇందులో భాగంగానే తండ్రి నాగార్జునతో కలిసి సినిమా చేయడంపై ఓపెన్ అయ్యాడు. కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ‘బంగార్రాజు’. ఇందులో తండ్రీకొడుకులు నాగార్జున, నాగచైతన్య కలిసి నటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే కాంబినేషన్ మరోసారి రిపీట్ కాబోతున్నట్లు వార్తలు గత కొద్ది రోజులుగా వస్తుండగా.. తాజాగా దీనిపై క్లారిటీ ఇచ్చాడు నాగచైతన్య. ‘మిమ్మల్ని మళ్ళీ నాగార్జునతో తెరపై చూసే అవకాశం ఉందా?’ అని ప్రశ్నించగా.. ‘మేము ప్రస్తుతం బంగారురాజు సీక్వెల్‌ను ప్లాన్ చేస్తున్నాము. కాబట్టి మీరు మమ్మల్ని త్వరలోనే వెండితెరపై చూస్తారు’ అని చెప్పుకొచ్చాడు. దీంతో ఈ కాంబినేషన్‌ను మరోసారి స్క్రీన్‌పై చూడబోతున్నామా అంటూ కామెంట్స్ చేస్తున్నారు అక్కినేని ఫ్యాన్స్.



BCINEET
OTT DISTRIBUTION RELEASE

సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 111 | సోమవారం | 04-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కె | ఫోన్ : 7337375938

# 'పెద్ది' కోసం భారీ రెమ్యునరేషన్



కోలీవుడ్ బ్యూటీ శృతి హాసన్ పేరు మార్మోగిపోతోంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'లో ఆమె స్పెషల్ సాంగ్ చేస్తుందనే వార్త ఇప్పటికే సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. షూటింగ్ లొకేషన్ నుంచి కొన్ని వీడియోలు లీక్ అవ్వడంతో ఈ విషయంపై క్లారిటీ వచ్చేసింది. అయితే ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తున్న విషయం ఏమిటంటే.. ఈ ఒక్క పాట కోసం శృతి అందుకున్న భారీ పారితోషికం. సాధారణంగా శృతి హాసన్ ఒక సినిమాకు హీరోయిన్‌గా చేస్తే దాదాపు రూ. 3 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుంది. కానీ 'పెద్ది' సినిమాలో కేవలం ఒకే ఒక్క పాట కోసం ఆమె ఏకంగా రూ. 3.5 కోట్లు డిమాండ్ చేసిందని, మేకర్స్ కూడా అందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. హీరోయిన్‌గా చేస్తే దాదాపు 30 నుంచి 40 రోజుల పాటు కాల్ షీట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఈ స్పెషల్ సాంగ్ కోసం కేవలం 3 నుంచి 4 రోజులు షూటింగ్ చేస్తే సరిపోతుంది. తక్కువ రోజుల్లోనే హీరోయిన్ రెమ్యునరేషన్ కంటే ఎక్కువ సంపాదిస్తుండటంతో నెటిజన్లు నోరెళ్లబెడుతున్నారు.

ఇటీవల కాలంలో స్టార్ హీరోయిన్లు స్పెషల్ సాంగ్స్ కోసం భారీగా ఛార్జ్ చేస్తున్నారు. 'స్త్రీ 2'లో తమన్నా, 'కూలీ' సినిమాలో పూజా హెగ్డే ఒక్కో పాటకు రూ. 3 కోట్లు తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఇప్పుడు శృతి హాసన్ వారిని కూడా దాటేసి రూ. 3.5 కోట్లు తీసుకోవడం సినీ సర్కిల్స్‌లో చర్చనీయాంశమైంది. రామ్ చరణ్ సరసన గతంలో 'ఎవడు' సినిమాలో హీరోయిన్‌గా నటించిన శృతి, చాలా కాలం తర్వాత మళ్ళీ ఆయన పక్కన మాస్ స్టెప్పులు వేయబోతోంది. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఆయన కంపోజ్ చేసిన ఊర మాస్ ట్యూన్ కు రామ్ చరణ్ గ్రేస్, శృతి హాసన్ ఎనర్జీ తోడైతే థియేటర్లు దద్దరిల్లడం ఖాయమని చిత్రబృందం నమ్మకంగా ఉంది. ఈ పాట సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనుందని టాక్. తక్కువ పనికే ఎక్కువ లాభం ఉండటంతో శృతి హాసన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది.



# 'తుంబాడ్-2'లో ఆలియా భట్ కీ రోల్!

భారతీయ చలనచిత్ర చరిత్రలోనే అత్యంత అద్భుతమైన హారర్ థ్రిల్లర్‌గా నిలిచిన 'తుంబాడ్' చిత్రానికి సీక్వెల్ రాబోతుండటం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'తుంబాడ్ 2' కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న వేళ, ఈ సినిమాకు సంబంధించి సెన్సేషనల్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ నటించబోతున్నారనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో ఒక అత్యంత కీలకమైన పాత్ర కోసం మేకర్స్ ఆలియా భట్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. సినిమాలోని ఒక మలుపు వద్ద ఆలియా పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని సమాచారం. దీనికి ఆలియా కూడా వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట. అంతేకాకుండా, మే 3 నుంచి ముంబైలో జరగబోయే షూటింగ్‌లో ఆమె పాల్గొనబోతున్నారని, కేవలం రెండు రోజుల్లోనే తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ఆలియా పూర్తి చేయనున్నారని సమాచారం. 'తుంబాడ్' లాంటి రా అండ్ రస్టిక్ చిత్రంలో ఆలియా భట్ లాంటి స్టార్ హీరోయిన్ మెరవబోతుండటం సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.

కేవలం ఆలియా భట్ మాత్రమే కాకుండా, ఈ సినిమాలో మరో వర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ ఒక పవర్‌ఫుల్ పాత్రలో నటించబోతున్నారు. సోహం షా, నవాజుద్దీన్ వంటి ఇద్దరు దిగ్గజ నటులు కలిసి నటిస్తుండటంతో, ఈ సీక్వెల్ నటన పరంగా కూడా నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోంది. మొదటి భాగంలో చూపించిన హస్తర్ పురాణాలలోని మరిన్ని రహస్యాలను, చీకటి కోణాలను ఈసారి మేకర్స్ ఎంతో గ్రాండ్‌గా చూపించబోతున్నారు. ఈ సినిమా కోసం ముంబైలో సుమారు 8 ఎకరాల భారీ సెట్ వేసి, ఒక నగరాన్నే సృష్టించి షూటింగ్ జరుపుతున్నారు. మొదటి భాగానికి సహ-దర్శకత్వం వహించిన ఆదేశ్ ప్రసాద్ ఈ సీక్వెల్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 3, 2027న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. పెన్ స్టూడియోస్ సమర్పణలో అత్యంత భారీ వ్యయంతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఆలియా భట్ ఎంట్రీతో 'తుంబాడ్ 2' ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో ప్రకంపనలు సృష్టిస్తోంది.

# ఓటీటీలోకి ఎంట్రీ ఇవ్వనున్న 'వాజా 2'




హెచ్, అల్ అమీన్, అలోన్ బిన్ సిరాజ్, బిజు కుట్టన్, అజిన్ జాయ్, వినాయక్ వి, అల్ఫోన్స్ పుత్రేన్, అజు వర్గీస్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం వాజా 2 (బయోపిక్ ఆఫ్ ఏ బిలియన్ బ్రోస్). మలయాళంలో రూపొందిన ఈ సినిమా కొంతకాలం క్రితం థియేటర్లలో విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈ సినిమాను ఆ తర్వాత తెలుగులో డబ్ చేసి విడుదల చేశారు. తెలుగు బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం పరవాలేదనే స్థాయి విజయాన్ని సాధించింది. ఈ మూవీ మరికొన్ని రోజుల్లోనే ఓటీటీలోకి ఎంట్రీ ఇవ్వబోతోంది. తాజాగా దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. ఈ సినిమా డిజిటల్ హక్కులను జియో హాట్ స్టార్ సంస్థ దక్కించుకుంది. అందులో భాగంగా మే 8వ తేదీ నుంచి ఈ సినిమాను తమ ఓటీటీలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు ఆ సంస్థ అధికారికంగా ప్రకటించింది. మరి ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను ఏ స్థాయిలో మెప్పిస్తుందో చూడాలి. సావిన్ ఎస్.ఏ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్ వారు నిర్మించారు.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 111 | సోమవారం | 04-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



BCINEET OTT DISTRIBUTION RELEASE








## అబద్ధాలు రాయడం ఆపండి




ప్రముఖ పాప్ సంచలనం మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు సాధిస్తున్న తరుణంలో, ఆమెరికా పత్రిక న్యూయార్క్ పోస్ట్ ప్రచురించిన ఒక వివాదాస్పద కథనంపై మైఖేల్ జాక్సన్ మేనల్లుడు తాజ్ జాక్సన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే 217 మిలియన్ డాలర్ల(రూ.2059 కోట్లు) భారీ వసూళ్లు రాబట్టడంతో, జాక్సన్ కుటుంబం ఈ విజయాన్ని ఆసరాగా చేసుకుని 'థ్రిల్లర్' టూర్లు, సీక్వెల్ సినిమాల ద్వారా భారీగా లాభపడాలని చూస్తోందంటూ న్యూయార్క్ పత్రిక కథనాన్ని రాసుకొచ్చింది.

అయితే దీనిపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన మైఖేల్ జాక్సన్ మేనల్లుడు తాజ్ జాక్సన్, న్యూయార్క్ పోస్ట్ మరియు రిపోర్టర్ స్టేసీ బ్రౌన్‌ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేవలం క్లిక్ బైట్ కోసం నకిలీ సోర్సులను సృష్టించి తమ కుటుంబంపై అబద్ధాలు ప్రచారం చేయడం ఆపాలని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా గతంలో మైఖేల్ జాక్సన్ కోర్టు విచారణ ఎదుర్కొంటున్న సమయంలో రిపోర్టర్ స్టేసీ బ్రౌన్ ప్రాసిక్యూషన్ బృందంతో కలిసి విందు చేశారని, అందుకే ఆయనకు ఎటువంటి విశ్వసనీయత లేదని తాజ్ ఆరోపించారు. తమ కుటుంబాన్ని నిరంతరం వేధిస్తూ తప్పుడు కథనాలు రాస్తున్న టాబ్లాయిడ్లను ప్రజలెవరూ నమ్మవద్దని, కేవలం లాభాల కోసమే జాక్సన్ ఫ్యామిలీ పాకులాడుతోందన్న ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## దళపతి విజయ్ అంటే చాలా ఇష్టం



తమిళనాడు రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే గమ్యంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తలపతి విజయ్‌కు మద్దతు పెరుగుతోంది. ఇప్పటికే లక్షలాది మంది అభిమానులు ఆయన వెంటే నడుస్తుండగా, తాజాగా సినీ ప్రముఖులు కూడా విజయ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. మణిరత్నం 'పొన్నియిన్ సెల్వన్', 'థగ్ లైఫ్' చిత్రాలతో ప్రేక్షకులలో మంచి గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మి తాజాగా విజయ్ రాజకీయ ప్రవేశంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఆయన నా 'విజయ్ అన్న'.. కానీ ఓటు వేసే ఛాన్స్ లేదు..

ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఐశ్వర్య లక్ష్మి మాట్లాడుతూ.. తాను విజయ్‌కు వీరాభిమానినని చెప్పారు. "నేను విజయ్ అన్నను ఎంతో ఆరాధిస్తాను. ప్రజల పట్ల ఆయనకు ఉన్న ప్రేమ, అభిమానులతో ఆయనకున్న అనుబంధమే ఆయనను రాజకీయాల వైపు నడిపించాయి. ప్రజా జీవితంలోకి రావాలన్న ఆయన నిర్ణయానికి నా పూర్తి మద్దతు ఉంటుంది" అని ఆమె పేర్కొన్నారు. అయితే తాను కేరళకు చెందిన వ్యక్తిని కావడం వల్ల ఆయనకు ఓటు వేసే అవకాశం తనకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల గురించి మాట్లాడటం అవసరమని తాను నమ్ముతానని, విజయ్ రాజకీయాల్లో గొప్ప విజయం సాధించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. చివరగా తుది నిర్ణయం ప్రజలదేనని ఆమె పేర్కొన్నారు.

విజయ్ రాజకీయ రంగ ప్రవేశంపై దక్షిణాది దిగ్గజ నటులు భిన్నంగా స్పందించారు. గతంలో రజనీకాంత్.. విజయ్‌కు తన అభినందనలు తెలుపుతూ, ఆయన విజయం సాధించాలని క్లుప్తంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కమల్ హాసన్ కూడా విజయ్‌ను తాను రాజకీయాల్లో శత్రువుగా చూడటం లేదని స్పష్టం చేశారు. మోహన్ లాల్ మాట్లాడుతూ.. రాజకీయాలు తన రంగం కాదని, నిర్ణయాలు తీసుకోవడం విజయ్ ఇష్టమని అన్నారు. మమ్ముట్టి ఈ విషయంపై స్పందించడానికి నిరాకరించారు.

మే 4న తేలనున్న భవితవ్యం..

2024లో 'తమిళగ వెట్రి కజగం' పార్టీని స్థాపించిన విజయ్, 2026 అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా బరిలోకి దిగారు. ఇటీవల ఏప్రిల్ 23న జరిగిన తమిళనాడు ఎన్నికల్లో ఆయన పార్టీ అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ ఎన్నికల ఫలితాలు మే 4న వెలువడనున్నాయి. విజయ్ రాజకీయ భవిష్యత్తును ఈ ఫలితాలు ఎలా ప్రభావితం చేస్తాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇకపోతే ఐశ్వర్య లక్ష్మి గురించి చూస్తే.. ప్రస్తుతం ఈ హీరోయిన్ 'ఆశా', 'గట్ట కుస్తీ 2'తో పాటు సాయి దుర్గా తేజ్ సరసన 'సంబరాల యతి గట్టు' వంటి చిత్రాలలో నటిస్తున్నారు.

## 'జెట్లీ' ప్రదర్శనపై ప్రభావం

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద కొత్త రకమైన వివాదం చెలరేగింది. 'పర్సంటేజీ' సిస్టమ్ చుట్టూ తిరుగుతున్న ఈ సమస్య ఇప్పుడు మైత్రీ మూవీ మేకర్స్ సమర్పించిన తాజా చిత్రం 'జెట్లీ' ప్రదర్శనపై నేరుగా ప్రభావం చూపుతోంది. తెలంగాణలోని ఎగ్జిబిటర్లు, మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్ల మధ్య నెలకొన్న ఈ విభేదాలు మల్టీప్లెక్స్‌ల వరకు విస్తరించడంతో పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి. తెలంగాణలోని సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రెంటల్స్, రెవెన్యూ షేరింగ్ (పర్సంటేజీ) విషయంలో నిర్మాతల మండలి, ఎగ్జిబిటర్ల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. తమ షరతులకు అంగీకరిస్తేనే సినిమాలను ప్రదర్శిస్తామని ఎగ్జిబిటర్లు కఠినంగా వ్యవహరిస్తుండగా, పర్సంటేజీ విధానాన్ని ప్రొడ్యూసర్స్ గిల్డ్ వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో మైత్రీ సంస్థకు చెందిన సినిమాలను సింగిల్ స్క్రీన్‌లలో నిలిపివేయాలని ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్నారు.

సింగిల్ స్క్రీన్ సమస్య కొనసాగుతున్నప్పటికీ, సంబంధం లేని మల్టీప్లెక్స్‌లలో కూడా 'జెట్లీ' ప్రదర్శనను ఆపివేయడంపై మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ప్రతినిధి కేతిరెడ్డి శశిధర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎగ్జిబిటర్ల సంఘానికి లేఖ రాస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. సింగిల్ స్క్రీన్ సమస్యను పరిష్కరించేందుకు మల్టీప్లెక్స్‌లను ఒత్తిడి సాధనంగా ఉపయోగించడం సరికాదని పేర్కొన్నారు. మల్టీప్లెక్స్‌ల విషయంలో ఎలాంటి విభేదాలు లేనప్పటికీ అక్కడ కూడా ప్రదర్శన నిలిపివేయడం వ్యాపార ధర్మానికి విరుద్ధమని అన్నారు. చర్చలకు ఎప్పుడూ సిద్ధమని, సమస్యలను చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు.

'జెట్లీ' వంటి చిన్న సినిమాలకు థియేటర్ల మద్దతు ఎంతో కీలకం. మైత్రీ వంటి పెద్ద సంస్థ పంపిణీ చేస్తున్నప్పటికీ, ఈ వివాదం కారణంగా కలెక్షన్లపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముంది. ఇక ఎగ్జిబిటర్లు మల్టీప్లెక్స్ చైన్స్‌ను కూడా ప్రభావితం చేయడం డిస్ట్రిబ్యూషన్ రంగంలో కొత్త ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. ఇప్పుడైనా ఇరుపక్షాలు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకుంటాయా? లేక ఈ వివాదం మరింత ముదురుతుందా? అన్నది చూడాలి.

